సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# పొగ మంచుతో కప్పబడిన యాదాద్రి ఆలయం




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వాతావరణంలో మార్పుల కారణంగా వాతావరణం పూర్తిగా చల్లబడింది.దీంతో గురువారం యాదాద్రి ఆలయ పరిసరాలు, దట్టమైన పొగమంచుతో యాదాద్రి కొండ, ప్రధానాలయం, రాజ గోపురాలు మాడవీధులు, పొగమంచుతో కప్పుకు పోయినవి. ఈ సుందర దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఇక్కడి ప్రదేశాలు పూర్తిగా మంచుతో కప్పబడి ఉండడంతో సిమ్లా, హిమాలయ, డార్జిలింగ్ వంటి ప్రదేశాలను తలపిస్తున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో గందరగోళం


## వంతుల వారిగా పాఠశాలకు హాజరవుతున్న టీచర్లు

## సృజనాత్మక టీచింగ్ శూన్యం – అంధకారంలో బాల్యం

## సమయపాలన పాటించని ప్రబుద్ధులు

## ప్రభుత్వ స్కూళ్లలో పాస్ పర్సంటేజ్ తగ్గుతున్న వైనం

## పేరెంట్స్ మీటింగ్ గాలికి – ఉపాధ్యాయ సంఘాలు తెరపైకి




మర్రిగూడ, మేజర్‌న్యూస్ ః మండలంలో ప్రభుత్వ స్కూళ్లపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తమకు నచ్చిన స్టైల్లో టీచింగ్ చెబుతూ మమ అనిపించి వెళ్తున్న వైనం కనిపిస్తోంది. కొన్ని పాథమిక పాఠశాల టీచర్లు వంతుల వారిగా పాఠశాలకు హాజరవుతున్నారవుతూ తాము ఆడిందే ఆట పాడిందే పాటలా మారిపోయింది. మండల విద్య అధికారికి అదనపు మండలాలు కేటాయించడంతో మండల స్కూళ్లపై పర్యవేక్షణ లోపిస్తుందని మండల ప్రజలు అనుకుంటున్నారు. సృజనాత్మకతతో కూడిన టీచింగ్ విద్యార్థులకు బోధించినట్లయితే వారి బాల్యం బంగారం అవుతుంది. బాల్య దశను తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా వ్యక్తి గత వ్యవహారాలకు కేటాయిస్తూ విద్యార్థి దశను అంధకారంలోకి నెట్టేస్తున్నారు. ప్రభుత్వ విజన్ కి అనుగుణంగా పాఠశాలలో పాస్ పర్సంటేజ్ పెంచడంలో ఉపాధ్యాయులు విఫలమవుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని పాఠశాలలో అధికంగా ఉన్న టీచర్లు గ్రూపు రాజకీయాలు చేస్తూ బోధన పద్ధతులనే మర్చిపోయారన్న విమర్శలు జోరుగానే ఉన్నాయి. విద్యార్థుల నాలెడ్జిని వెలికితీసే ఆక్టివిటీస్ వంటి ప్రోగ్రాంలను పక్కకు పెట్టి స్కూల్ సమయాన్ని వ్యక్తి గతాలకు వినియోగిస్తున్నట్లు రిపోర్ట్. ఇటువంటి గందరగోల సరిస్థితిలో విద్యార్థులు చదువుకోవడానికి అనుకూల పరిస్థితి ఎలా ఉంటుందన్న ప్రశ్నలున్నాయి. ఇక నెలకు ఒకసారి జరిపే పేరెంట్ మీటింగ్ పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇలా తప్పించుకు తిరిగే ఉపాధ్యాయుల వల్ల ప్రతిరోజు పాఠశాలకు హాజరవుతూ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతోంది. ఏది ఏమైనా సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఉంటే విద్యార్థులకు నష్టం కలగదని మండల ప్రజల అభిప్రాయం.

# నూతన డీఎస్పీని సన్మానించిన జగిని వెంకన్న

వివరాలు 8లో

# పవర్‌లూమ్ యూనిట్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ జిల్లా బ్యూరో

పంచలు, లుంగీలతో పాటు బెడ్ షీట్ల తయారీపై సైతం దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మరమగ్గం నేత కార్మికులకు సూచించారు. గురువారం ఆమె నల్లగొండ జిల్లా కే ంద్రంలోని పద్మానగర్ లో ఉన్న పవర్ లూమ్ యూనిట్లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్ లూమ్ నేత ఉత్పత్తి దారులతో మాటాడుతూ పవర్ లూమ్ మిషన్లు, డయింగ్, మార్కెటింగ్, రా మెటీరియల్, అమ్మకాలు, గిరాకీ, లాభాలు తదిదతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అక్కడ పనిచేస్తున్న నేత కార్మికులతో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మరమగ్గాల ద్వారా నేత ఉత్పత్తులు చేస్తున్న కార్మికులందరూ పంచలు, లుంగీలతో పాటు, బెడ్ షీట్లు తయారీ పై సైతం దృష్టి సారించాలని, వీటిని హాస్పిటళ్లు, ఇతర ప్రదేశాలలో ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశం ఉన్నందున మంచి మార్కెటింగ్ ఉంటుందని తెలిపారు. కాటన్ తో పాటు, సిల్క్ ఉత్పత్తుల పై దృష్టి సారించాలని ఆమె సూచించారు. పవర్ లూమ్స్ ద్వారా మరిన్ని ఉత్పత్తులు చేపట్టి ఆర్థికంగా ఇంకా ఎదిగేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, చేనేత శాఖ డెవలప్ మెంట్ ఆఫీసర్ రంజిత్ కుమార్, నేత సంఘాల ప్రతినిధులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# 95 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చిలుకూరు, మేజర్‌న్యూస్ః మండలంలోని బేతవోటు గ్రామంలో రెండు ప్రాంతాలలో కలిపి 95 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని చిలుకూరు ఎస్ ఐ సురభి రాంబాబు తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం గురువారం తెల్లవారు జామున మండలంలోని బేతవోల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సిసి రోడ్డు ప్రక్కన బొలిశెట్టి భద్రయ్య ఓపెన్ ప్లాట్‌లో అక్రమంగా పిడియస్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి వాటిని ఎక్కు లాభానికి వేరేచోట అమ్మడానికి అక్కడ డంపు చేసినారనే సమాచారంతో ఎస్ఐ బృందం హుటాహుటీన వెళ్ళగా అక్కడ పోలీసు వారిని చూసి బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ సైదులు అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు. అక్కడ ఉన్న పిడియస్ బియ్యమును లెక్కించగా 122 తెల్లని బస్తాలలో ఉన్న బియ్యం సుమారుగా 55 క్వింటాలుగ ఉంటాయని తెలిపారు. ఎస్ఐ ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా జరిపి అట్టి పిడియస్ బియ్యాన్ని సీజ్ చేసి బెజవాడ సైదులు పై కేసు నమోదు చేయడం జరిగినది అని, అనంతరం ఇదే గ్రామానికి చెందిన బెజవాడ లక్ష్మీనారాయణ 40.40 క్వింటాల పిడియస్ బియ్యం ఇదే గ్రామానికి చెందిన బొల్లు నరసమ్మ ఇంట్లో నిలవ చేయడంతో వాటిని పట్టుకొని సీజ్ చేసి బెజవాడ లక్ష్మీనారాయణ పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.





# ఘనంగా తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి ఎంపీటీసీ సభ్యులు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు, గురువారం తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వేంకట్ రాజీరెడ్డి, జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, గుత్తా నర్సింహ్మారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, తాటి శేఖర్ గౌడ్, రమేష్, నకరకంటి రవిందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పద్మ డాక్టర్. కూరెళ్ల విఠలాచార్యను సన్మానించిన నకిరేకల్ ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యుకు భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి డాక్టర్. కూరెళ్ల విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా గురువారం తన స్వగృహంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజీ రెడ్డి,ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, గుత్తా నర్సింహ్మారెడ్డి, పున్న నర్సింహా, కూరెళ్ళ నర్సింహా చారి, తాటి పాముల శేఖర్ గౌడ్, పున్న రమేష్ తదతరులు పాల్గొన్నారు.

# పోలీసులకు ప్రజలు సహకరించాలి

## నాంపల్లి సీఐ డి.జలంధర్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని నాంపల్లి సీఐ. డి.జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు ఎవరు అమ్మిన ఉక్కు పాదం మోపుతామని ఆయన అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్ – మంజుల కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


# టీటీడీ కళ్యాణ మండపం పునః ప్రారంభం






కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : హుజూర్‌నగర్ రోడ్డులోని టీటీడీ కళ్యాణ మండపం పునః ప్రారంభమైంది. తక్కువ ధరల్లో శుభకార్యాలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు జగిని ప్రసాద్ తెలిపారు. పునఃప్రారంభం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# వివాహనికి హజరైన బీఆర్ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీ కుమారుడు లోహిత్, రాజ్‌పుష్ప కన్స్‌ట్రక్షన్ ఎండి పారుపాటి మహేందర్‌రెడ్డి,రాధారెడ్డి కూతురు భవానిల వివాహం జూమైరహి గల్ఫ్ బెహరన్ రిసార్ట్‌లో జరిగిన వివాహనికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి హజరై నూతన వధువరులను ఆశీర్వాదించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి



మునగాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని ముకుందాపురం లో ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఎమ్మెల్యే పద్మావతి ,మంత్రి ఉత్తమ్ సహకారంతో మండలంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోళ్ళ వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు రణబోతు సుమన్ రెడ్డి,ముస్కుల సైది రెడ్డి,నర్రా శ్రీనివాస్ రెడ్డి,నర్రా నవీన్ రెడ్డి, పోరెడ్డి భూపాల్ రెడ్డి,భూదాటి వీరా రెడ్డి,నూకమల్లు బాబు,గోపి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, కిషోర్ బాబు,నరేష్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామపంచాయితీలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు గ్రామ సభ గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రత్యేక అధికారి డాక్టర్ జనార్ధన్ అధ్యక్షత వహించారు. గ్రామసభలో పాల్గొని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ గ్రామ పంచాయితీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి గిద్దే కరుణాకర్, పంచాయితీ సెక్రటరీ నర్సింహులు, కారోబార్ స్వామి గౌడ్, గ్రామ పంచాయితీ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్‌కానిస్టేబుల్ మహానందరెడ్డికి ఏఎస్సైగా పదోన్నతి

## ఘన సన్మానం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ మహానంద రెడ్డికి ఏఎస్సైగా పదోన్నతి లభించింది. సహచర పోలీసులు, మిత్రులు, బంధువులు ఆయనకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్‌ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో ''రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో ఈవేసవిలో ఒక్కొక్క కుటుంబం మంచినీటి కోసం నెలకు రూ.2,500 ఖర్చు చేస్తున్నారు. తాగునీటి కొరత పల్లెలను పట్టిపీడిస్తున్నది. ప్రత్యామ్నాయం చూడాల్సిన పాలకులు చేతులెత్తేశారు. ఎప్పుడో వచ్చే మిషన్ భగీరథకు పాలకులు ఊదరగొట్టి జనానికి ఎండమావుల్లో నీళ్ళు తాగిస్తున్నారు. గత ఏడాది ప్రయివేటు బావులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించలేదు. ఇప్పుడు బావుల యజమానులు లీజుకివ్వమంటే పాతబాకీ చెల్లించాలని అడుగుతున్నారు. ధనికరాష్ట్రం, బంగారు తెలంగాణ అని బడాయి మాటలు చెప్పే ఏలికలు పేదలకు నీళ్ళు కూడా అందించలేని దుస్థితిలో పడ్డారు.

గత ప్రభుత్వాలలో వడగాలులను ప్రకృతి విపత్తుల కమిటీ పరిధిలో చేర్చేందుకు కొంత చర్చ జరిగింది. కానీ ఫలితం లేదు. మోడీ సర్కారు కూడా ఆవైపు ఆలోచన చేయలేదు. వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చడం వలన బాధితులకు సత్వరం లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అందుకే వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రం మీద ఒత్తిడి చేయాలి. గతంలో వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించేవారు. మృతుల వివరాలు సేకరించేందుకు ముగ్గురు అధికారులతో కిందిస్థాయి కమిటీ కూడా ఉంటుంది. కానీ ఇప్పటివరకూ వడదెబ్బ మృతులను రికార్డు చేయలేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదు. ఇప్పటికైనా వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం అమలుచేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి. వడగాలులను ఎలా ఎదుర్కోవాలో పాలకులు ప్రజలలో చైతన్యం కల్పించాలి. వడదెబ్బ మరణాలను అరికట్టాలి. అందుకు సత్వరమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట పున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృజించడం సాధ్యమా?

ప్రకృతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని విభూతి భూషణ్ బందోపాధ్యాయ 'వనవాసి' నవలలో అద్భుతంగా చిత్రించారు. 'అడవి గాచిన వెన్నెల' అంటారు. కానీ చంద్రోదయాన్ని, హొయలు పోయే వెన్నెల అసలుసిసలు సౌందర్యాన్ని అడవిలో మాత్రమే చూడగలం. 'అడవి తల్లికీ దండాలో' అని మనవాళ్ళు పాడుకుంటారు. అటవీ వైవిధ్యాన్ని, మాయమర్మం ఎరుగని ఆదివాసుల జీవన రీతులను అల్లం రాజయ్య, సాహుల 'కొమురం భీము', వసంతరావు దేశ్‌పాండే 'అడవి' నవలల్లోనూ చదివి ముగ్ధులమవుతాం. కేశవరెడ్డి నవల 'అతను అడవిని జయించాడు' ఒక దృశ్యకావ్యమనే చెప్పాలి. అల్లం శేషగిరిరావు రాసిన వేట కథల్లోనూ అడవి ఔన్నత్యం రూపుగడుతుంది. తెలుగు కవులకీ, కథకులకీ అడవి గొప్ప ప్రేరణ, తరగని ఇతివృత్తం.

ఇవాళ నల్లమల్లలో యురేనియం తవ్వకాలంటే మండిపడుతున్న కవులు, రచయితలు తమ కలాలకు పదునుపెట్టారు. అడవిని స్మరిస్తున్నారు. అడవి వస్తువుగా కవిత్వాన్ని సృజిస్తున్నారు. నిజానికి గొప్ప సాహిత్యసృష్టికి అడవులే కదా మూలం. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల్లో అరణ్యాల వర్ణన కమనీయం. బెజ్జారవు రవీందర్ రాసిన 'తాటక' నవల అడవుల్ని నిర్మూలించే వారికీ, వాటిని కాపాడుకోవాలనుకునే వారికి మధ్య జరిగిన ఘర్షణని ప్రతీకాత్మకంగా చూపింది. అడవుల్లేని ప్రపంచాన్ని ఊహించగలమా? అడవుల్ని నిర్మూలిస్తేనే విద్యుత్ వెలుగులు లభిస్తాయంటే ఆ వెలుగులు ఎవరికోసం? ఎందుకోసం? అనే ప్రశ్నలు సహజం. అరణ్యం పట్ల సృజనశీలుర అమేయమైన మమకారమే ఈ ప్రశ్నలకు మూలం. ఇది అరణ్యాలను కాపాడుకునే దిశగా క్రియాశీలతని సంతరించుకోడం ఇవాల్టి అవసరం.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది– అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి–కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి – కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు. సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీపుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది?

# ధర్మబిక్షం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 102 జయంతి వేడుకలను గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన నడిపిన పోరాటం చిరస్మరణీయమన్నారు. సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన మహనీయుడు ధర్మ భిక్షం ఈ కార్యక్రమంలో నాయకులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, కల్లేపల్లి మహేందర్, గోరేటి రాములు, పేరబోయిన పెంటయ్య, గోపగాని రాజు, పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య, పుష్ప, మద్దూరి భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి పాల్గొన్నారు.

**రామన్నపేట :** బొమ్మగాని ధర్మబిక్షం 102వ జయంతి వేడుకలు మండల



కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటిసి జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, గీతా పనివాళ్ల సంఘం జిల్లా నాయకులు బాలగోని మల్లయ్య, మండల కార్యదర్శి గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, లగ్గొని యాదయ్య, రచ్చ యాదగిరి, బత్తుల సత్యనారాయణ, బావండ్ల పల్లి బాలరాజు, వీరమళ్ళ లక్ష్మీనారాయణ, భూపతి నరసింహ, చెరుకు శివరాజ్, వీరమల్ల అంజయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**దేవరకొండ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాన సాయుధ పోరాట యోధుడు,




మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజల మనిషి, అనునిత్యం పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి, గీత కార్మికుల గొంతుకై నినదించిన కామ్రేడ్ ధర్మాభిక్షం 102 వ జయంతి దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, గీతా పని వారాల సంఘం డివిజన్ కార్యదర్శి కుంభం జయరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, ఏఐఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, గీతా పనివారాల సంఘం, సిపిఐనాయకులు ఎండి మైనోద్దీన్, బొడ్డు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 102 వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన నిరాడంబర జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లచ్చయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి తొర్పునూరి




వెంకటేశం గౌడ్, దేశగోని వెంకటేశం గౌడ్, ఉడుగు ఓరుగంటి మహేందర్, బొంగు రమేష్, బొడిగే బాలకృష్ణ గౌడ్, సందిళ్ల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


**సూర్యాపేట (చివ్వెంల) :** ధర్మభిక్షం జీవిత పుస్తకం లోని ప్రతి పేజి మాట ప్రతి అక్షరం



నేటి తరానికి స్ఫూర్తిధాయకం అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ నావాబుపై ప్రజాసైన్యంతో తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు పాలన కింద ఉన్న సూర్యాపేటలో విద్యార్థులకు హాస్టల్ పెట్టి వారికి విద్యాబుద్ధులతో పాటు సామాజిక చైతన్యాన్ని నేర్పించాడన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత ఆయనదే అన్నారు. గీత పనివారల కార్మికుల సమైక్యతను స్థాపించి స్వచ్ఛమైన ప్రకృతి పానీయమైన కల్లును ఆహార పానీయమని, విటమిన్లు పోషకపదార్థాలు కలిగిన కల్లును రక్షించుకోవాలని ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్వి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, గీత పని వారాల రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, ఎ ఐ టి యు సి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మొదటిరోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా

## తొళక్కం, దివ్య ప్రబంధపారాయణములు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం పాతగుట్ట దేవాలయంనందు మొదటి రోజు గురువారం సాయంత్రం తొళక్కం, దివ్య ప్రబంధపారాయణములు జరిపిన ఆలయఅర్చకులు. అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుమంజనము, సాయంత్రం దివ్య ప్రబంధ సేవా కాలం నిర్వహించనున్న అర్చకులు. ఆలయంలో ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగునున్న అధ్యయనోత్సవములు. ఈనెల 19 తేదీ నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు.. అధ్యయనోత్సవాల భాగంగా భక్తులచే జరిపించు నిత్య కళ్యాణం,సుదర్శన నారసింహ హెూమం..రద్దు చేపట్టిన ఆలయ అధికారులు. ఈ కార్యక్రమంలో అధికారులు, అధ్యాపక స్వాములు, ప్రధాన అర్చకులు వారలు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



# నేడు జరగబోయే కనకదుర్గమ్మ జాతరను విజయవంతం చేయాలి




చిలుకూరు, మేజర్‌న్యూస్ః నేడు జరిగే కనకదుర్గమ్మ జాతరను అన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కనకదుర్గమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పారేపల్లి ఉపేందర్ అన్నారు. గురువారం మండలంలోని జర్రిపోతులగూడెం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడతూ గత 12 సంవత్సరాల నుండి మహాశివరాత్రికి ముందు కనకదుర్గమ్మ జాతరను గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. కనకదుర్గమ్మ జాతరను జెర్రిపోతులగూడెం గ్రామంలో అన్ని పార్టీలకు అతీతంగా కులమత భేదాలకు తావు లేకుండా నిర్వహించుకుంటున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నలబోలు సుజాత శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మద్ది పద్మ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ చెన్ని కేశి కావేరి వెంకటేశ్వర్లు, గుడి కమిటీ మాజీ చైర్మన్ ఆర్ వెంకట్‌రెడ్డి, హనుమంతరావు, కల్లు సత్యనారాయణ, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ అంచనా బడ్జెట్ రూ. 2417.90 లక్షలు



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల మున్సిపాలిటీ సమావేశ మందిరంలో గురువారం 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం మున్సిపాలిటీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సర అంచనా ఆదాయమును వివిధ వనరుల ద్వారా గుర్తించారు. సాధారణ ఆదాయము రూ. 158 లక్షలు, మార్కెట్ ఫీజు, ఎంక్రోచ్ మెంట్ ఫీజు, కుళాయి పన్నులు, లైసెన్స్ ఫీజుల ద్వారా రూ. 31.10 లక్షలు, ఇతర ఆదాయములు రూ. 199.80 లక్షలు, ప్రభుత్వ గ్రాంట్లు రూ. 2025 లక్షలు, డిపాజిట్లు రూ. 4 లక్షలు మొత్తం ఆదాయము రూ. 2417.90 లక్షలుగా అంచనా వేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మున్సిపాలిటీ అంచనా వ్యయము సాధారణ పరిపాలన సిబ్బంది జీతభత్యాలు రూ. 135.80 లక్షలు, ఇంజనీరింగ్, నీటి సరఫరా రూ. 105 లక్షలు, శానిటేషన్, ప్రజా ఆరోగ్య కార్మికులు రూ. 95.10 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం రూ. 4 లక్షలు, గ్రీన్ బడ్జెట్ రూ. 49 లక్షలు, డిపాజిట్లు రూ. 4 లక్షలు, ప్రభుత్వ గ్రాంట్లు, రూ. 2025 లక్షలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి అంచనా వ్యయము మొత్తం 2417.90 లక్షలుగా ప్రకటించారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, నాగయ్య, మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నని కలిసిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



హాలియా, మేజర్‌న్యూస్ : తీన్మార్ మల్లన్న నీమర్యాదపూర్వకంగా కలిసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ అందించిన ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హెడ్ మాస్టర్ కట్టెబోయిన సైదులు, మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

- రోడ్డుపై వాహనాలను పార్క్ చేయరాదు
- డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కల్గి ఉండాలి
- అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కించుకో కూడదు
- సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మల్లేపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు, క్లోజర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సమావేశం ఏర్పాటుచేసి వారికి కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి పలు సూచనలను సూచించారు. కొండమల్లేపల్లి పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ఆటో డ్రైవర్లు, క్లోజర్ వెహికల్ డ్రైవర్లు, ప్రతి వాహన డ్రైవర్ తమ వాహనాలను మెయిన్ రోడ్లమీద పార్కింగ్ చేయకూడదని తెలిపారు. వాహనం నడిపే ప్రతి డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు, వాహనానికి ఇన్సూరెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్యాసింజర్ వాహనాదారులు, ఆటో వారు తమ పరిధికి మించి ఎక్కువమందిని ఎక్కించుకోకూడదని, నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మేడిగడ్డ పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి

## కెఆర్ఎంబి పై అఖిల పక్షం పెట్టాలి

## జూలకంటి రంగారెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగడంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబి పై తక్షణమే అఖలపక్ష సమావేశం నిర్వహించాలని, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాలి. మేడిగడ్డ ప్రాజెక్టును బొందల గడ్డగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కెసిఆర్ పై మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులన్ని ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయ్యాయని గత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు మాత్రమే శంకుస్థాపనలు చేశారని ఏ ఒక్క కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో రైతాంగానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. వాస్తవానికి కెసిఆర్ నల్లగొండ బహిరంగ సభకు వచ్చేటప్పుడు క్షమాపణ చెప్పి రావాల్సిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగలేదని ప్రతిపక్ష నాయకులకు సమయం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలు రచ్చబండ, పిట్టల సభగా సాగుతున్నాయని దుయ్య బట్టారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య రాష్ట్రంలో ప్రధాన చర్చ, నిరుద్యోగుల సమస్యలు, ప్రజల సమస్యల పై చర్చలు నిర్వహించకుండా అసెంబ్లీ రచ్చబండగా జరుగుతున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు ఉదాత్తంతంగా నడవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ దేశాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్తూ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని నిరసిస్తూ శుక్రవారం జరుగు గ్రామీణ భారత్ బంద్‌కు సిపిఐఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 2015లొ శంకుస్థాపన చేసిన చర్లగూడెం రిజర్వాయర్ కనీసం భూ నిర్వాసితులకు కూడా పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదు డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుండి నీరు తీసుకోవాలో కనీసం డిపిఆర్ కూడా ఈ ప్రభుత్వము రూపొందించలేదన్నారు. నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యా యం జరిగినది ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టానని ఊపగాంపుడు ఉపన్యాసాలు తప్ప ఈ పది సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయారని తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని అస్పష్టంగా తయారుచేసి సంవత్సరాలు తరబడి సాగు తాగునీరు ఇవ్వకుండా మునుగోడు దేవరకొండ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగినది ఇవాళ మళ్లీ వచ్చి కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో శుద్ధ అబద్ధాలు మాట్లాడని ఆ మాటలు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, ప్రభావతి, కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

## శాంతినికేతన్ స్కూల్లో ప్రత్యేక పూజలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని శాంతి నికేతన్ హైస్కూల్లో వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతి మాతకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కరస్పాండెంట్ అండ్ ప్రిన్సి పాల్ బోదాసు శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట నూతన ఎంపీడీవోగా కె.నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల నుండి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని పరిచయం చేశారు.

# కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎస్సై



చండూర్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 11 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పొటొకన్ కరాటే టోర్నమెంట్ లో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, మెడల్స్ సాధించిన సందర్భంగా గాంధీజీ స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎస్సై ఉప్పు సురేష్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. మెడల్స్ తీసుకున్న వారిలో ఐదుగురు విద్యార్థులు ఐశ్వర్య, అన్నవరం, చక్రధర్, అనన్య, జ్ఞానేష్, నలుగురు సిల్వర్ మెడల్స్ శ్రీనిధి, విష్ణు, జోహాఫ్సిన్, మెహర్, నలుగురు విద్యార్థులు బ్రాంజ్ మెడల్స్ మదిహా, తరుణి, సాయి శ్రీ, సహస్రలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి రోజు దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఇలాంటి తరుణంలో తల్లి దండ్రులు తమ పిల్లలను చదువుల కోసం బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారన్నారు. బాలికలకు చదు వు ఒకటే సరిపోదని, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించరుకు నేందుకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని, కరాటేను నేర్చుకోవడం వలన విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారై, వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, కావున కరాటేను అందరు విద్యార్థులు విధిగా నేర్చుకో వాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

## ఎంపీపీ రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : గణపవరం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కేటాయించిన రూ. 25 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ అన్నపూర్ణ సీతారామిరెడ్డి, జాబిశెట్టి నాగప్రసాద్ పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ 285వ జయంతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ నందు సంత్ సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ ప్రభుత్వ హాస్పిటల్ నందు పేదలకు వృద్ధులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. సంతు సేవాలాల్ గిరిజనుల ఆరాధ్య దైవం ఆయన గిరిజనుల కోసమై పెద్ద ఎత్తున వారికోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిన్న వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషిచేసిన మహనీయులు సంతు సేవాలాల్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాస్పిటల్ సూపరింటెండెంట్ లచ్చునాయక్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర సెక్రెటరీ కొర్ర రామ్‌సింగ్, తెలంగాణ ఎరకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, చిత్రం శ్రీను విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అలంపల్లి కొండల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వంగాల బిక్షమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, నవీన్ సుధీర్ పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** గిరిజనుల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సంతు సేవాలాల్



మార్గములో గిరిజనులు నడుచుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో గిరిజనుల ఆరాధ్యుడైన సంతు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించి అనంతరం కాంగ్రెస్ నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గిరిజనుల ఆదేశాల మేరకు సేవాలాల్ జయంతి సెలవుదినంగా ప్రకటించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. గిరిజనులకు ఒక కోటి రూపాయలను అదనంగా ఖర్చులకు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజన యువత చదువులో రాణించి ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు పెండెం రామ్మూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, వెంకన్న గౌడ్, గుగులోతు భాస్కర్, కృష్ణా, రాజు, వెంకన్న, గిరిజనులు పాల్గొన్నారు.

***కోదాడ :*** హుజూర్‌నగర్ రోడ్డులోని గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వ పక్షాన ఆర్డీఓ సూర్యనారాయణ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ సూర్యనారాయణ మాట్లాడుతూ గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణ, వంగవీటి రామారావు, చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి, ఎంఈఓలు సలీం షరీఫ్, సైదా నాయక్, హాజీ నాయక్, హనుమా నాయక్, నందలాల్ కోట్యా నాయక్, రాజు నాయక్, లచ్చిరాం, డాక్టర్ దశరథ నాయక్, రవి నాయక్, జగ్గు నాయక్, బావ సింగ్, పద్మబాయి, కనకమ్మ, కౌన్సిలర్లు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# చీదేళ్ల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర పోస్టర్ ఆవిష్కరణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య జాతర పోస్టర్ ను దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ జాతర ఉత్సవాలు ఈ నెల 24 నుండి 29 వరకు జరుగుతాయని, ఈ నెల 22న శిఖర పోతురాజు శ్రీ చక్రయాత్ర ప్రతిష్టా మహోత్సవము, 24న అంగరంగ వైభవంగా గ్రామ పురవీధులలో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని. 25న కోలాటాలతో ప్రభండ్ల తంగెళ్ళగూడెం అమ్మవారి ఘనంగా ఊరేగింపు ఉంటుందని, 26న తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు, 28న తంగెళ్ళగూడెంలో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని జాతరకు వచ్చిన భక్తులకు మెడిసిన్ మెట్ల శివ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. 29వ తారీఖున అంగరంగ వైభోగంగా తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం, చంద్ర పట్నం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బిజీగ గోపి, దేవాలయ వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, కీర్తి వెంకట్రావు, యలమంచయ్య, అనంతుల అంజయ్య, గొట్టిపర్తి గోవిందయ్య, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, జాల సైదులు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, వెన్న అమృత రెడ్డి, కీర్తి వెంకట్రావు, రాములు, మారోజు వేణు, సీతారాములు, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వంటగది లేక ఆరు బయట వంటావార్పు

- తక్షణమే వంటగది నిర్మాణం పూర్తి చేయాలి
- సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో వంటగది లేక ఆరు బయటనే వండుతు మధ్యాహ్నం భోజనం కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వంటగది నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. ఆదర్శ పాఠశాలలో సుమారు 300 మంది పిల్లలు చదువుతున్నా వారికి వంటగది నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఎండకు గాలికి ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం వంటగ్యాస్ ఇవ్వాలని, అదే విధంగా నెలలు తరబడి వారు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే నెల నెల వంట బిల్లులు ఇవ్వాలన్నారు. గుడ్డుకు ఎనిమిది రూపాయలు చొప్పున ఇవ్వాలని అదేవిధంగా గతంలో ఇచ్చినటువంటి ప్రభుత్వం వంట వారికి మూడు వేలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి గ్రామాలలో రాజకీయ వేధింపులు తగ్గించాలని అన్నారు. నేడు జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నాయకురాలు సరస్వతి రేణుక ఎల్లమ్మ మానస శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# మహత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్‌ను తనిఖీ

## జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యురాలు సాయని విజయభారతి



భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ ః ఆలేరు మండల కేంద్రంలోని మహత్మ జ్యోతి రావు పూలే బాలుర రెసిడెన్షియల్ (రాజపేట)పాఠశాలను జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యురాలు సాయని విజయభారతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమే విద్యార్దులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిశీలించారు.పాఠశాల అవరణలోని వెల్నెస్ సెంటర్‌లో రిజిస్టర్లను తనిఖీ చేసారు. విద్యార్దులకు అందుతున్న వైద్యం,మందులు,కిట్స్‌లను పరిశీలించారు. కిచెన్‌లోని వంటలను స్వయంగా పరిశీలించారు.స్నానపు గదులు,టాయిలెట్స్‌లను పరిశీలించారు.రాత్రి సమయంలో విద్యార్దుల చెంత ఎంత మంది రక్షణగా ఉన్నారో అడిగి తెలుసుకున్నారు.ముందుగా ఆమేకు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే,డిప్యూటి పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర,ఆదనపు కలెక్టర్లు వీరారెడ్డి,భాస్కర్‌రావు స్వాగతం పలికినారు.పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమములో ఎన్‌ఎచ్‌ఆర్‌సి ఇన్సిపెక్టర్ అరుణ్ త్యాగి,రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్‌రెడ్డి,జిల్లా విధ్యాశాఖ అధికారి నారాయణరెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య తదితరులు పాల్గోన్నారు.

# శాలిగౌరారం సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః శాలిగౌరారం సిఐగా శ్రీనివాస్‌రెడ్డి రెండు రోజుల క్రితం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గురువారం శాలిగౌరారం సిఐగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాస్ రెడ్డి గతంలో శాలిగౌరారం ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇక్కడ పని చేసిన రాఘవరావు బదిలీపై వెళ్లడంతో హైదరాబాదు విజిలెన్స్ నుండి ఇక్కడికి బదిలీపై వచ్చిన ట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు.

# నేడు జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపేడుతున్నదని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు ఈనెల 16న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని, వారు అన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లు మండల కేంద్రంలో ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిందని ఈ10 సంవత్సరాల కాలంలో కార్మికులకు కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని,యానాల దామోదర్ రెడ్డి, ఎండి ఇమ్రాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రామన్నపేట, మోత్కూర్ మండల కార్యదర్శులు ఉట్కురి నరసింహ, అన్నెపు వెంకట్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్గె నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివరాత్రి సమ్మయ్య, బత్తుల సత్యనారాయణ, మోటే నగేష్, చిన్నం రమేష్, గొరిగే రవి, ఎలిగే అచ్చులు, పెంటయ్య, రచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** ఈనెల 16న కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక




సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సంపూర్ణ సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ-నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్ వద్ద ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన.

***నల్గొండ టౌన్ :*** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నల్లగొండ కేంద్రంలో గల గడియారం సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల 16న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని అన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలతోపాటు మధ్యతరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవు ఆవేదన వ్యక్తం చేశారు. టిపిటిఎఫ్ నాయకులు రత్నయ్య గారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేదు. ఏళ్ళ తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్దతిలో కొనసాగిస్తున్నారు అన్నారు. నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ కేంద్రం గత పదేళ్ళలో ఆదాయపన్ను స్లాబులను సవరించలేదని, రాయితీ మొత్తాన్ని పెంచలేదు. అన్ని వస్తువులపై జిఎస్టీ వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పించారని, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ఉద్యోగుల ఆదాయపన్ను శ్లాబులు సవరించాలని, ఆదాయ పన్ను రాయితీ పరిమితిని పెంచాలని, పిఆర్‌డిఏ చట్టాలనులను రద్దు చేసి సిపిఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ పునరుద్దరించాలని, ఎన్ఇపి - 2020 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బందుకు




మద్దతుగా జరిగిన నిరసన ప్రదర్శనలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఖుర్షీద్‌మియా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకులు నర్రా శేఖర్ రెడ్డి, బడుగు అరుణ, సంతోషం, నలపరాజు వెంకన్న, గేర నర్సింహ, మురళయ్య, ఎరనాగుల సైదులు, సైదులు, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

***గుండాల :*** మన తెలంగాణ గుండాల అసంఘటిత కార్మికులపై ప్రభుత్వం



వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలని నేడు జరిగే సమ్మెలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొంటున్నారని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ దేవందర్ కు వినతి పత్రం అంద జేస్తున్న గుండాల మండల గ్రామ పంచాయితీ కార్మికులు ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం నాయకులు ఇటికల పరశురాములు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఏ పనిలో వారికి అదే పని ఇచ్చి గ్రామ పంచాయితీ పని చేయించుకోవడానికి ప్రభుత్వం కార్మికులను వారి వారి పనులకు అనుకూలంగా సిబ్బందిని పని చేయించాలని ఈ సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సోమయ్య, ఇందిరా గిరి, మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** కేంద్రంలోని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేఖ




విధానాలకు నిరసనగా చెపడుతున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా భువనగిరి పట్టణంలో జరిగిన సమావేశంలో పాల్గోని మాటలాడుతు ఈ బంద్‌లో కార్మికుల, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రజాల జీవన ఆదాయం పడిపోయినదని తెల్పారు.పెదల సంఖ్య పెరుగుతుపోతున్నదని అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో 80కోట్ల మంది దరిద్రరేఖ దిగువన ఉన్నారని తెల్పారు. వ్యవసాయ రంగం ను కార్పోరేట్ శక్తులకు అప్పజేప్పడానికి కేంద్రం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ధరలు రోజు రోజుకు పెరుగుతు పోతున్నాయని, ప్రజల స్దీతి ఆగమ్య గోచరంగా తయారైనదని తెల్పారు.అన్ని డిమాండ్ల సాదన కోసం చెపట్టబోతున్న భారత్ బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి దయ్యాల నరసింహ,మండల కార్యవర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,పల్లెర్ల అంజయ్య,కొండా ఆశోక్,కొండమడుగు నాగమణి పాల్గోన్నారు.



***భువనగిరి :*** ఈనెల 16వ తేదిన దేశ వ్యాప్తంగా జరుగుతున్న భారత్ బంద్‌కు తమ పూర్తి మద్దతు అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ తెల్పారు. ఈ సందర్భంగా మాటలాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు, కార్మిక,కార్షక విధానాలకు వ్యతిరేఖంగా తీసుకువస్తున్న అడినెన్స్‌లకు వ్యతిరేఖంగా, అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన అని చెప్పి పోసం చేసినదని తెల్పారు.దేశంలో ఒక పక్క నిరుద్యోగం పెరుగుతుపోతుందని,మరోపక్క ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని,దీని వలన పేద ప్రజల జీవన స్దితిగతులు అగమ్యగొచరంగా తయారైనాయని తెల్పారు.అందుకు జరుగుతున్న భారత బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆ పార్టీ నాయకుల చేయూత



చివ్వెంల, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గుంజలూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మహిళ కార్యకర్త మొలుగూరి నర్సమ్మ (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలపారు. ఇప్పటి నుండి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ పెద్ది అంజయ్య, మాజీ వార్డు మెంబర్ ఐతరాజు రాంమల్లు, ఎక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి, కొనకంచి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేపాల్‌లో మన మూటకొండూర్ బిడ్డ శివలింగం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః నేపాల్ దేశంలో ఖాట్మండ్ రాజధానిలో జరుగుతున్న వరల్డ్ సోషల్ ఫోరం సభలలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులలో భాగంగా యాదాద్రిభువనగిరి జిల్లా మూటకొండూర్ గ్రామానికి చెందిన శివలింగం పాల్గోనడం జరిగినది.ఈనెల 15వ తేది నుండి 19వ తేది వరకు జరుగుతున్న వరల్డ్ సోషల్ ఫారం నకు ప్రతినిధిగా వెళ్లడం జరిగినది.ఈ సందర్భంగా గురువారం ఖాట్మండు పుర వీదులలో ప్రదర్శనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం నాలుగురికి మాత్రమే అవకాశం లబించగా,అందులో మన శివలింగంనకు దొరికినది అవకాశం.అ ఐదు రోజుల పాటు ఈ సభలలో వివక్ష,దళిత,అదివాసి,,మైనార్టీ,మహిళ,పిల్లల హక్కులపై చర్చలు జరుగుతాయని తెల్పారు.అలాగే రైతు సమస్యలు ,జల్,జంగల్,జమీన్,ఫారెస్ట్ రైట్స్‌తో పాటు హింసకు వ్యతిరేఖంగా తదితర అంశాల పై చర్చలు జరుగుతాయి.

# బాప్టిస్ట్ చర్చిలో ఉపవాస దీక్ష ప్రార్థనలు ప్రారంభం

కోదాడ, మేజర్ న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో 40 రోజుల ఉపవాస దీక్షలు, ప్రార్థనలను పాస్టర్ వి ఏసయ్య ప్రారంభించారు. క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో 40 రోజుల పాటు ఉపవాసం, ప్రార్థనలు చేస్తారన్నారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, జగ్గు నాయక్, జాన్, తబిత, కళ్యాణ్, మోజెస్, గురు నాథ్, రాంబాబు, మెరినారాణి, మౌనిక, జ్యోతి, సువార్తమ్మ, సలోమి పాల్గొన్నారు.



